# రేషన్ పంపిణీ పారదర్శకంగా జరిగేలా చూడాలి-సీపీఐ డిమాండ్



**తెలుగు గళం న్యూస్ జఫర్‌గడ్, ఆగస్టు 27**

మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలో రేషన్ పంపిణీ పారదర్శకంగా జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్ చేసింది.గురువారం సీపీఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జఫర్‌గడ్ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శివర్గ సభ్యుడు, గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్ మాట్లాడుతూ..గ్రామంలో రేషన్ పంపిణీ సమయంలో తూకంలో వ్యత్యాసాలు చోటుచేసుకుంటున్నాయని, సమయపాలన పాటించకుండా కార్డుదారులను రేషన్ షాపు చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతోనే ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రేషన్ పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా, నిర్ణీత సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే సీపీఐ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వేల్పుల పెదరాములు, అన్నపు అజయ్, అన్నపు విష్ణు, నక్క బిక్షపతి, బుల్లె రాములు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వేతో పంటల నమోదు చేసుకోవాలి

**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఆగస్టు 27:**

స్టేషన్ ఘనపూర్ మండలంలో 2026 వానాకాలం పంటల వివరాలను డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో నమోదు చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి కరుణాకర్ తెలిపారు.మండలంలో మొత్తం 27,800 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా, ప్రస్తుత వానాకాలంలో సుమారు 13,500 ఎకరాల్లో వరి, 6,500 ఎకరాల్లో పత్తి, మరో 3,000 ఎకరాల్లో ఇతర పంటలు సాగులో ఉన్నట్లు అధికారులు తెలిపారు.డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా ప్రతి వ్యవసాయ భూ కమతాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి, వాస్తవంగా సాగులో ఉన్న పంటను పరిశీలించి డిజిటల్‌గా నమోదు చేస్తారు. పంట పేరు, సాగు విస్తీర్ణం, భూ కమతం వివరాలతో పాటు జీపీఎస్ ఆధారిత జియో లొకేషన్‌ను నమోదు చేసి, క్షేత్రంలో ఉన్న పంట ఫొటోను మొబైల్ యాప్ ద్వారా అప్‌లోడ్ చేస్తారు.మండలంలో 13 రెవెన్యూ గ్రామాలు, 6 ఏఈఓ క్లస్టర్లు ఉండగా, మొత్తం 45,320 ఫార్మ్‌లను సర్వే చేయాల్సి ఉందని అధికారులు గుర్తించారు.సర్వేను వేగవంతంగా, ఖచ్చితంగా పూర్తి చేసేందుకు గ్రామాల వారీగా 13 మంది డీసీఎస్ వాలంటీర్లను నియమించారు. వారు తమకు కేటాయించిన గ్రామాల్లో ప్రతి వ్యవసాయ భూ కమతాన్ని సందర్శించి క్రాప్ బుకింగ్‌తో పాటు పంట ఫొటో, జియో లొకేషన్ వివరాలను నమోదు చేస్తారు.డీసీఎస్ వాలంటీర్లు నమోదు చేసిన వివరాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) పరిశీలించి, ధ్రువీకరించిన అనంతరం ఆమోదిస్తారు.దీంతో ఏ భూ కమతంలో ఎంత విస్తీర్ణంలో ఏ పంట సాగులో ఉందనే వివరాలు ఖచ్చితంగా అందుబాటులోకి వస్తాయి.ఈ సమాచారం పంటల విస్తీర్ణ అంచనాలు, విత్తనాలు, ఎరువుల అవసరాల ప్రణాళిక, పంటల కొనుగోలు, వ్యవసాయ పథకాల అమలు, పంట నష్టం అంచనా తదితర కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.రైతులు తమ గ్రామాలకు కేటాయించిన డీసీఎస్



వాలంటీర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులకు సహకరించి, తమ పొలాల్లో సాగులో ఉన్న పంటల వివరాలను సక్రమంగా డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కరుణాకర్ కోరారు.

# కాటాపూర్ పీహెచ్‌సీలో ఐటీడీఏ పీఓ ఆకస్మిక తనిఖీ

**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి -- లెనిన్ వత్సల్ టోప్పో**

**రికార్డులు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరుపై ప్రత్యేక పరిశీలన**



**తెలుగు గళం తాడ్వాయి, ములుగు ఆగస్టు 27**

ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ లెనిన్ వత్సల్ టోప్పో ఐఏఎస్ శ్రీ సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలం కాటాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఇన్‌పేషెంట్ రిజిస్టర్, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించారు. రోగుల వివరాలు, ఆసుపత్రి రికార్డులను ప్రతిరోజూ సక్రమంగా నమోదు చేసి అప్‌డేట్ చేయాలని, వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. రోగులు, వారి సహాయకులతో మాట్లాడి వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా, వైద్య సేవలు ఎలా అందుతున్నాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. మందుల తయారీ, గడువు తేదీలను పరిశీలించిన పీఓ, మందులను సక్రమంగా వేరు చేసి నిల్వ చేయడంతో పాటు వచ్చిన, పంపిణీ చేసిన స్టాక్ వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. దోమల నివారణకు అన్ని నివాస ప్రాంతాల్లో ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రేయింగ్ (ఐఆర్ఎస్) కార్యక్రమం పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆదేశించారు. సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఫార్మసీలో రోగులకు మందుల పంపిణీ విధానాన్ని పరిశీలించి, మందులు అందించే సమయంలో సరైన జాగ్రత్తలు పాటించాలని, రోగుల రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. తనిఖీ సమయంలో డాక్టర్ స్నిగ్ధ, ఎంఎల్‌హెచ్‌పీ, ఆరోగ్య విస్తరణ అధికారి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాను పరిశీలించుకోవాలి

- **మూడో వార్డు కౌన్సిలర్ బూడిది జ్యోతి**



**తెలుగు గళం న్యూస్ జనగామ ఆగస్టు 27**

కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటర్ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా 273, 275, 276 బూత్‌లకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను మూడో వార్డులోని చైతన్య కాలేజ్ వద్ద ప్రదర్శించారు.కాలేజీ బిఎల్ఓలు తిప్పారపు యాకూబ్, ఎండి యాకూబ్, గండి మనోహర్ ఆధ్వర్యంలో ఓటర్ల వివరాలను ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచారు.ఈ సందర్భంగా మూడో వార్డు కౌన్సిలర్ బూడిది జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఓటరు తన ఓటుతో పాటు కుటుంబ సభ్యుల ఓట్లను కూడా స్వయంగా పరిశీలించుకోవాలని సూచించారు.ముసాయిదా జాబితాలో ఓటు లేకపోతే బిఎల్ఓ అందించే నోటీసుతో పాటు, నోటీసులో పేర్కొన్న ఎన్నికల అధికారి కార్యాలయాన్ని సంప్రదించి అవసరమైన పత్రాలను సమర్పించాలని తెలిపారు.శనివారం నుంచి బిఎల్ఓలు బూత్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అందుబాటులో ఉంటారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైనదని, ఇతరులపై ఆధారపడకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు వివరాలను స్వయంగా పరిశీలించుకోవాలని బూడిది జ్యోతి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జనగామ ఆర్ఐ అన్వేష్, జీపీఓ కృష్ణ, రెండో వార్డు కౌన్సిలర్ రామగళ్ల విజయ్, కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీశైలం, మచ్చ ప్రవీణ్ కుమార్, మూడో వార్డు అధ్యక్షుడు గుంటుక దామోదర్ రెడ్డి, సీపీఎం శాఖ కార్యదర్శి గుండు శశిరేఖ, కొమ్మగళ్ల ఎల్లయ్య, మలిపెల వాణి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఎండి నజీమా, స్వప్న, హైమ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు**

**పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై బీజేపీ యువమోర్చా నిరసన**

**తెలుగు గళం ఏటూరునాగారం, ములుగు :**



పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏటూరునాగారం మండల యువమోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ములుగు జిల్లా యువమోర్చా అధ్యక్షుడు మాదరి శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరై దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. డిగ్రీలు పూర్తి చేసిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా ప్రైవేట్ కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. వెంటనే పెండింగ్ ఫీజులను విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జాడీ రామరాజు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పలక గంగ, మండల అధ్యక్షులు విలకొల్ల చక్రవర్తి, తాళ్లపల్లి లక్ష్మణ్, ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూపాలపల్లి మైనింగ్ ఏడీఈ ఇంట్లో ఏసీబీ మెరుపు దాడులు

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**



ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గనుల శాఖ (మైన్స్) ఏడీఈ బొజ్జ జయరాజ్ నివాసాలు,కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించారు.వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఉదయం నుంచే ముమ్మర సోదాలు చేపట్టాయి.భూపాలపల్లితో పాటు హైదరాబాద్‌లోని బోడుప్పల్‌లో ఉన్న ఆయన నివాసం,సూర్యాపేట,తాండూరు తదితర ప్రాంతాల్లోని బంధువులు,సన్నిహితుల ఇళ్లతో కలిపి మొత్తం 12 చోట్ల ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి.భూపాలపల్లి జిల్లాలో సాగుతున్న ఇసుక అక్రమ రవాణా,మైనింగ్ మాఫియాతో జయరాజ్ చేతులు కలిపి భారీగా అక్రమార్జనకు పాల్పడినట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి.ఈ క్రమంలో ఆదాయానికి మించి భారీగా స్థిర,చరాస్తులు కూడబెట్టినట్లు వచ్చిన పక్కా సమాచారంతో అధికారులు ఈ దాడులు నిర్వహించి కీలక పత్రాలు,ఆస్తుల వివరాలను స్వాధీనం చేసుకుంటున్నారు.కాగా,ఇటీవల జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జయరాజ్ జిల్లా ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకోవడం గమనార్హం.అవార్డు పొందిన కొద్ది రోజుల వ్యవధిలోనే ఏసీబీ దాడులు జరగడం అధికార వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.తనిఖీలు పూర్తయిన తర్వాత స్వాధీనం చేసుకున్న నగదు,బంగారం,ఆస్తుల పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

# ఘనంగా బిషప్ జయరావు పొలిమేర 61వ జన్మదిన వేడుకలు



**తెలుగు గళం న్యూస్ ధర్మసాగర్ ఆగస్టు 27**

మహా ఘన రెవ. బిషప్ జయరావు పొలిమేర 61వ జన్మదిన వేడుకలను గురువారం ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పొలిమేర ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించడం పట్ల పలువురు అభినందించారు.కార్యక్రమంలో గంగారపు అజయ్, పొలుమారి బాలస్వామి, పొలుమారి చిరంజీవి, బొడ్డు శాంతిసాగర్, బొడ్డు ప్రభుదేవ్, గోపాల్, ప్రఫుల్ కుమార్, వెంకటేష్, ఆవుల కుమారస్వామి, బొడ్డు ప్రసాద్ కుమార్, బొడ్డు క్రాంతి రాణదేవ్, గబ్బేటా సందీప్, కలకోటి మురళీకృష్ణ, పొలుమారి విజయ్, మేఘనాథ్, మధుకర్, మార్టిన్, కనకం అక్షయ్ కుమార్, కొట్టె విజయ్ భాస్కర్, మాచర్ల శ్రీను, బొక్క ప్రేమ్ కుమార్, బొడ్డు రాజు, బొడ్డు బన్నీ, మేకల బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# తోట రాజు కుటుంబాన్ని పరామర్శించిన టీఆర్‌పీ నాయకులు



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి గణపురం**

గణపురం మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన తోట రాజు ఇటీవల మృతి చెందగా,ఆయన కుటుంబాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) నాయకులు గురువారం పరామర్శించారు.మండల అధ్యక్షుడు గండు కరుణాకర్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ బాధిత కుటుంబాన్ని కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే తోట రాజు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికరమని,ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా నాయకుడు మోటపోతుల సమ్మయ్య,గ్రామ కమిటీ సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్ద తండా కేలో ఘనంగా తీజ్ పండుగ ముగింపు వేడుకలు

**తెలుగు గళం న్యూస్ పాలకుర్తి ఆగస్టు 27**



పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్ద తండా కే గ్రామంలో గిరిజనులు అత్యంత భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా నిర్వహించే తొమ్మిది రోజుల తీజ్ పండుగ ముగింపు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ సందడి నెలకొంది. ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు పోగు శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గిరాగాని కుమారస్వామి, మార్కెట్ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదపాక భాస్కర్, సీనియర్ నాయకులు ఆదినారాయణ, పుల్లన్న, గోనె అశోక్ రెడ్డి, గోనె మహేందర్ రెడ్డి, పెద్ద తండా కే సర్పంచ్ లావుడియా బాలోజీ నాయక్, ఉప సర్పంచ్ బానోతు రవీందర్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు లచ్చిరాం, యూత్ అధ్యక్షులు హలావత్ దాస్రు, లావుడియా శ్రీను నాయక్, లావుడియా గణేష్, ధరావత్ వాసు నాయక్, బానోతు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే మార్కెట్ డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై తీజ్ పండుగ ముగింపు వేడుకలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా పాలకుర్తి మార్కెట్ చైర్‌పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్ మాట్లాడుతూ, తన సొంత గ్రామమైన పెద్ద తండా కేలో గిరిజనుల సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే తీజ్ పండుగ ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షించడంతో పాటు వాటిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో గిరిజనుల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆమె తెలిపారు. తీజ్ పండుగ సందర్భంగా గ్రామ ప్రజలకు, మహిళలకు, యువతకు శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామంలో సోదరభావం, ఐక్యత, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# పాలకుర్తిలో ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



**తెలుగు గళం న్యూస్ జనగామ ఆగస్టు 27**

పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిబ్బంది పరస్పరం రాఖీలు కట్టుకుని రక్షాబంధన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రక్షాబంధన్ పండుగ సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పర ప్రేమ, ఆప్యాయతలు, సోదరభావంతో మెలగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, జడ్పీహెచ్ఎస్ పాలకుర్తి హెచ్ఎం ఉషారాణి, పాలకుర్తి వార్డు సభ్యులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వాణి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా ముందస్తు రాఖీ వేడుకలు



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**

స్థానిక వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలను గురువారం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వు రజిన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు తమ సహచర విద్యార్థులకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలలో రక్షాబంధన్ పండుగకు విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలను,ఆత్మీయ బంధాలను పెంపొందించే గొప్ప వేడుక ఇదని, విద్యార్థి దశ నుంచే ఇలాంటి సోదరభావాన్ని, పరస్పర గౌరవాన్ని అలవర్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజు, రవీందర్, చంద్రమౌళి, రాజనర్సు, తాజొద్దీన్, దేవేందర్, సుమన్, ఓంకార్, ఉపాధ్యాయినులు ఆస్పియా, అశ్విని, షహీద, కరుణశ్రీ, సుమలత, అఖిల, రమ్యలతో పాటు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీవో భవనానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ విజయ నాగన్న గౌడ్



**తెలుగు గళం న్యూస్ పాలకుర్తి ఆగస్టు 27**

పాలకుర్తి గ్రామంలోని వీవో భవన నిర్మాణానికి పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయనాగన్న గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్, వార్డు సభ్యులు విరమనేని హనుమంతరావు, కమ్మగాని సుధాకర్, కమ్మగాని శ్రీకాంత్, కత్తి దస్తగిరి, వెలమకంటి స్వప్న సతీష్‌తో పాటు వీవోలు, మహిళా సంఘాల సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సాదా బైనామా,ఓటర్ల జాబితా సవరణను వేగవంతం చేయాలి: ఆర్డీవో హరికృష్ణ






**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి**

కొత్తపల్లి గోరి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని భూపాలపల్లి ఆర్డీవో హరికృష్ణ గురువారం సందర్శించి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం మరియు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్–2026) పురోగతిపై తహసీల్దార్ ఎన్. హేమతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ హేమ వివరాలు వెల్లడిస్తూ.. మండలంలోని 21 పోలింగ్ బూత్‌ల పరిధిలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల సహకారంతో ఎస్ ఐ ఆర్ ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి ముసాయిదా జాబితాలను బీఎల్‌వోలతో చదివించినట్లు తెలిపారు.మండలంలో గతంలో 16,371 మంది ఓటర్లు ఉండగా, ఎస్ఐఆర్–2026 ముసాయిదా జాబితాలో 15,171 మంది నమోదయ్యారని, మిగిలిన 1,200 మందిని ఏఎస్‌డీడీ ఓటర్లుగా గుర్తించినట్లు పేర్కొన్నారు.ఇందులో 379 మంది మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేసి సరైన పత్రాలు సేకరిస్తున్నామని,అర్హులైన వారి నుంచి ఫారం–6 స్వీకరిస్తున్నామని వివరించారు.అలాగే సిబ్బంది సహకారంతో సాదా బైనామా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ బి.శ్రీలత, ఆర్ఐ రాజ్యలక్ష్మి, సీనియర్ సహాయకులు కె.జ్యోత్స్న, బీఎల్‌వో సూపర్‌వైజర్లు పి.రాజయ్య, ఎన్.వెంకటేష్, జూనియర్ సహాయకులు అరవింద్, జ్యోతి శ్వేత,రికార్డు అసిస్టెంట్ ప్రేమలత, ఆపరేటర్లు మహేష్, రజిత,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన మాజీ స్పీకర్ మధుసూదనాచారి





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రేగొండ మండలం జూబ్లీనగర్ గ్రామానికి చెందిన ఆరుట్ల మహేందర్‌కు మాజీ స్పీకర్,శాసనమండలి బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో రూ.1.50 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మహేందర్ తీవ్రంగా గాయపడటంతో మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు.వైద్య ఖర్చులు భారం కావడంతో బాధిత కుటుంబం సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకుంది.విషయం తెలుసుకున్న మధుసూదనాచారి ప్రత్యేక చొరవ చూపి ఆర్థిక సాయం త్వరగా మంజూరయ్యేలా కృషి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో మేలు చేస్తుందని,ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# దమ్మన్నపేట గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎంపిక



**తెలుగు గళం న్యూస్ వర్ధన్న పేట/ఆగస్టు 27**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్ణయం మేరకు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదేశాలతో వర్ధన్నపేట నియోజకవర్గం,వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కమిటీని ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్ మరియు గ్రామ సర్పంచ్ దుబ్బ అంజయ్య ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా దమ్మన్నపేట గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మెరుగు రాజాలు గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడీ రాజ్ రెడ్డి, ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రతి బాణుప్రసాద్ పాల్గొన్నారు.అలాగే గ్రామ ఉప సర్పంచ్ మెరుగు రమేశ్, మండల మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయికుమార్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకయ్య, బండౌతాపురం సర్పంచ్ బత్తినీ దశరథం, మండల నాయకులు దుబ్బ యాకయ్య, కర్కా నరసింహ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు లింగా రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో నిలిచిన ఉద్యమ యోధుడు ‘పెద్ది’




**భూపాలపల్లిలో ఘనంగా పెద్ది సుదర్శన్ రెడ్డి సంతాప సభ**

**మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు నామకరణం చేస్తాం**

**ప్రతి నియోజకవర్గంలో కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేసి గౌరవిస్తాం**

**బీఆర్ఎస్ సంతాప సభలో మాజీ ఎంపీ వినోద్ కుమార్,గండ్ర దంపతులు**

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసి,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జీవించిన ఉద్యమ నాయకుడు,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని బీఆర్ఎస్ నేతలు కొనియాడారు.గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్‌పర్సన్,భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అధ్యక్షతన పెద్ది సుదర్శన్‌రెడ్డి సంతాప సభను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ లోక్‌సభ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్,భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై దివంగత నేత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. పదవులు,అధికారాలు ఎప్పటికీ శాశ్వతం కావని,మనిషి సంపాదించుకున్న మంచితనం,ప్రజాభిమానం మాత్రమే కలకాలం నిలుస్తాయని పేర్కొన్నారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి రాజకీయాల్లో నిబద్ధతతో పనిచేస్తూ ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని,ఆయన అకాల మరణం పార్టీకి,తెలంగాణ సమాజానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యమ తొలిదశ నుంచి గులాబీ అధినేత కేసీఆర్‌కు పెద్దిపై ఎనలేని అభిమానం ఉండేదని గుర్తుచేశారు.పెద్ది మరణించినప్పుడు కేసీఆర్ స్వయంగా హాస్పిటల్‌కు,ఆపై నల్లబెల్లికి వచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చారని,కేటీఆర్,హరీష్ రావు సహా పార్టీ నాయకులందరూ ఆ కుటుంబానికి కొండంత అండగా నిలిచారని వివరించారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎప్పుడూ కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించేవారని, రాబోయే రోజుల్లో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పోరాడి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకురావడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని నేతలు పిలుపునిచ్చారు.ఉద్యమ నేత పెద్ది త్యాగాలను



భావితరాలకు గుర్తుండిపోయేలా నర్సంపేట మెడికల్ కాలేజీకి ఆయన పేరు నామకరణం చేయడంతో పాటు,ప్రతి నియోజకవర్గంలో ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పి ఘనంగా గౌరవించుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి,నర్సంపేట నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,మండల పార్టీ అధ్యక్షులు,ఉద్యమకారులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు

# సెప్టెంబర్ 7 చలో ఐటీడీఏ ఆదివాసీ మార్చ్‌ను విజయవంతం చేయండి

- **తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిశె బాలకృష్ణ పిలుపు**



**తెలుగు గళం ఏటూరునాగారం:**

తుడుం దెబ్బ ములుగు జిల్లా అత్యవసర సమావేశం గురువారం జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిశె బాలకృష్ణ హాజరై, సెప్టెంబర్ 7న ఏటూరునాగారం ఐటీడీఏ వద్ద నిర్వహించనున్న చలో ఐటీడీఏ ఆదివాసీ మార్చ్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ నిరుద్యోగులకు షెడ్యూల్డ్ ప్రాంతంలోని 29 శాఖల్లో 100 శాతం స్థానిక ఉద్యోగాల కోసం చట్టబద్ధమైన జీవోలు అమలు చేయాలని, జీవో 57 ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్‌ను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పీసా చట్టాన్ని గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఆదివాసీల హక్కులు, ఉద్యోగాలు, విద్య, భూమి మరియు ఏజెన్సీ ప్రాంత పరిపాలన పరిరక్షణ కోసం సెప్టెంబర్ 7న పెద్ద సంఖ్యలో ఆదివాసీలు పాల్గొని చలో ఐటీడీఏ ఆదివాసీ మార్చ్‌ను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ విగ్రహం వద్ద, ఆకులవారి గణపురం క్రాస్‌రోడ్‌లోని ఎస్టీ కాలనీలో మార్చ్‌కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈసం యాదయ్య, లక్ష్మీ సావిత్రి, గవిడి నాగబాబు, దెబ్బగట్ల శ్రీకాంత్, పోడెం శోభన్, కొప్పుల జగన్నాధరావు, కొమరం అబ్బయ్య, మోకాళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ఆలయంలో శాశ్వత క్యూ లైన్‌కు రూ.50 వేల విరాళం



**తెలుగు గళం న్యూస్ పాలకుర్తి ఆగస్టు 27**

మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల పండుగను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం శాశ్వత క్యూ లైన్ (స్టీల్ పైప్) ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అవసరమైన రూ.50 వేల నిర్మాణ వ్యయాన్ని 12వ వార్డు సభ్యులు కత్తి దస్తగిరి––సుమతి దంపతులు అందజేశారు.ఈ మొత్తాన్ని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయనాగన్న గౌడ్‌కు వారు అందజేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూ లైన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.దేవాలయ అభివృద్ధికి సహకరించిన దంపతులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

# గాజుల పండుగలో సాంప్రదాయ సౌరభం -- రక్షాబంధన్‌లో ఆత్మీయత

- **విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, కుటుంబ బంధాలపై అవగాహన**
- **సంప్రదాయ దుస్తులు.. రంగురంగుల గాజులతో సందడి**
- **రక్షాబంధన్ ద్వారా ప్రేమ, ఆప్యాయత, బాధ్యతల సందేశం**
- **ఆర్ట్ & కల్చర్ క్లబ్ ఆధ్వర్యంలో సృజనాత్మక కార్యక్రమాలు**

**తెలుగు గళం వెంకటాపురం(కె) :**

వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల చిరుతపల్లి––2లో గాజుల పండుగ, రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్ట్ డ కల్చర్ క్లబ్ ప్రధానోపాధ్యాయురాలు ఉష, క్లబ్ నిర్వాహకులు ఆలం వినోద ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సంప్రదాయాలు, సంస్కృతి, కుటుంబ విలువలపై అవగాహన పెంపొందించేలా సాగింది. గాజుల పండుగ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల గాజులతో అలంకరించుకుని ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. గాజులు కేవలం అలంకరణకు మాత్రమే కాకుండా భారతీయ సంస్కృతి, స్త్రీల సంప్రదాయం, ఆనందానికి ప్రతీకలుగా నిలుస్తాయని ఉపాధ్యాయులు వివరించారు. వివిధ రంగుల గాజుల ప్రాధాన్యత, మన సంస్కృతిలో వాటికి ఉన్న ప్రత్యేక స్థానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. రక్షాబంధన్ సందర్భంగా విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని అన్నాచెల్లెళ్ల అనుబంధం, ప్రేమ, నమ్మకం, ఆప్యాయతను చాటుకున్నారు. రాఖీ కట్టడం కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదని, ఒకరినొకరు గౌరవించడం, కష్టసమయాల్లో అండగా నిలవడం, మహిళలను గౌరవించడం, కుటుంబ విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉపాధ్యాయులు విద్యార్థులకు సందేశమిచ్చారు. పాఠ్యపుస్తక విద్యతో పాటు విద్యార్థుల్లో కళా నైపుణ్యాలు, సృజనాత్మకత, సాంస్కృతిక అవగాహన, సామాజిక విలువలను పెంపొందించేందుకు ఆర్ట్ & కల్చర్ క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థులు పాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ అలంకరణలు తదితర కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.“మన సంస్కృతిని తెలుసుకుందాం.. మన సంప్రదాయాలను గౌరవిద్దాం.. మన బంధాలను బలపరుచుకుందాం.. ప్రేమ, గౌరవం, బాధ్యతతో మంచి సమాజాన్ని నిర్మిద్దాం” అనే సందేశంతో కార్యక్రమం కొనసాగింది. ఈ వేడుకలు విద్యార్థుల్లో భారతీయ సాంస్కృతిక వారసత్వంపై గౌరవాన్ని పెంపొందించడంతో పాటు, కుటుంబ బంధాలు, సోదరభావం, పరస్పర గౌరవం, సామాజిక బాధ్యతలపై చక్కటి అవగాహన కల్పించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుజన్‌కుమార్, శైలజ, సంధ్యారాణి, నవీన్, వీరన్న, సరస్వతి, రామదాస్, రామయ్య, 4వ తరగతి సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.